# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం
19.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్




చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190


# నదీజలాలపై చర్చకు సై

## కేసీఆర్‌కు రేవంత్ సవాల్

- కేసీఆర్ కోరితే అసెంబ్లీ సమావేశాలకు రెడీ
- బురద జల్లి పారిపోవడం కాదు..చర్చిద్దాం
- పంచాయతీ ఎన్నికల్లో సత్తాచాటాం
- కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు
- కేటీఆర్‌కు వ్యతిరేకంగా హరీష్ వర్గం ప్రచారం



2లో

బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు సీఎం రేవంత్. 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం.' అని రేవంత్ అన్నారు.

# పరిషత్ ఎన్నికలకు సిద్ధం

## కేటీఆర్

- వచ్చేది బీఆర్ఎస్ సర్కారే
- కాంగ్రెస్‌ది గలీజు రాజకీయం



2లో

జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ బీఆర్ఎస్ పా ర్టీకి పూర్వ వైభవం ప్రారం భమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పర్ఫెక్షనే కాదు... సిన్సియారిటీ కూడా అవసరం

11



- పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్ గవర్నెన్స్'
- ప్రజాసేవలో బాహ్య ఒత్తిళ్ల కంటే అంతర్గత బలహీనతలే ప్రమాదకరం
- యువ సివిల్ సర్వెంట్లకు మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశం

# రూ.15 వేల కోట్ల విలువైన భూమి

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట

హైదరాబాద్: సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. ఈ భూమిపై హక్కులు తమవేనని నిజాం, సాలార్‌జంగ్, మీరాలం వారసులం అంటూ కొంతమంది సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుదీర్ఘ విచారణ తర్వాత ద్వి సభ్య ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. అది పూర్తిగా అటవీ భూమి అని.. దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని తేల్చి చెప్పింది. ఆ భూమిపై రాష్ట్ర ప్రభుత్వా నికి హక్కులు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102



ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీం కోర్టు రిజిస్ట్రీకి పంపా లని ధర్మాసనం సూచించింది. 2 దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం కొలిక్కి వచ్చింది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటుపరం తగదు

## అధికారంలోకి వచ్చిన రెండునెలల్లో వారిని జైలుకు పంపిస్తాం

### ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ హెచ్చరిక



అమరావతి : ఏపీలో మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయనున్న కూటమి సర్కార్‌కు అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన గుణపాఠం చెబుతామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. మెడికల్ కళాశాలల నిర్వహణ బాధ్యత తీసుకునే వారిని రెండు నెలల్లో జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రతులు తాడేపల్లికి చేరుకున్నాయి. బాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మొత్తం కోటి 4 లక్షల 11,136 మంది సంతకాల ప్రతులను లోక్‌భవన్‌లో గవర్నర్‌కు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పార్టీ కీలక సమావేశంలో జగన్ మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం దారుణమని పేర్కొన్నారు. ఉచిత వైద్యం అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ పెద్ద కుంబకోణమని, ఈ విషయంలో కోర్టులో అఫిడవిట్ వేస్తామని వెల్లడించారు. ప్రైవేట్ వారికి మెడికల్ కాలేజీలను అప్పగించి ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందని విమర్శిం చారు. విద్యను, ఆర్టీసీని, పోలీసు వ్యవస్థను ప్రైవేటీకరణకు కూటమి ఆలోచిస్తుందని ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా వైసీపీ హయాం లో సంక్షేమ పథకాలను నిర్ణయించిన క్యాలెండర్ ప్రకారం పేద లకు బటన్ నొక్కి అందజేశామని అన్నారు. రెండు సంవత్స రాలుగా కూటమి ప్రభు త్వం వల్ల ఒక్క మేలు జరుగలేదని పేర్కొ న్నారు. ఉన్న పథకాలను రద్దు చేయడంతో పాటు సూప ర్ సిక్స్‌తో వ్యవస్థలన్నీ కుప్పకూలాయని ఆరోపించారు.

# నదీజలాలపై చర్చకు సై

## కేసీఆర్‌కు రేవంత్ సవాల్

- కేసీఆర్ కోరితే అసెంబ్లీ సమావేశాలకు రెడీ
- బురద జల్లి పారిపోవడం కాదు..చర్చిద్దాం
- పంచాయతీ ఎన్నికల్లో సత్తాచాటాం
- కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు
- కేటీఆర్‌కు వ్యతిరేకంగా హరీష్ వర్గం ప్రచారం



**బీఆర్ఎస్ అధినేత,** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు సీఎం రేవంత్. 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం.' అని రేవంత్ అన్నారు.

**హైదరాబాద్, డిసెంబర్ 18:** బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురద జల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు సీఎం రేవంత్. 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం.' అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు.

### కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు..

కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత ఫలితాలు : సీఎం

**హైదరాబాద్, డిసెంబర్ 18:** రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన పార్టీ కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు సీఎం. గురువారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం 12,702 పంచాయతీలకు గానూ 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు సీఎం. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. దీంతో 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ పార్టీ సాధించిందన్నారు. 3,511 బీఆర్ఎస్, 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరగ్గా.. 87 స్థానాల్లో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 33 శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే



దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబరాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి

**బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**వచ్చేది బీఆర్ఎస్ సర్కారే**

**కాంగ్రెస్‌ది గలీజు రాజకీయం**

**యాదాద్రి భువనగిరి:** జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతనకల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గులేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.



70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు నూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు వివరించాలి

**ఆయిల్ పామ్ పై అవగాహన కల్పించాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ పై వివరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన,ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో ఫెర్టిలైజర్ షాప్, ఐకేపీ ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులకు శిక్షణ,అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా,జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ..వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ తో ఉపయోగాలను రైతులకు వివరించాలని పేర్కొన్నారు. యాప్ వినియోగంతో రైతులకు ఎరువుల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉందో అనే సమాచారం తెలుస్తుందని, వారికి కేటాయించిన ఎరువులు అందుబాటులో ఉంటాయనే వివరాలు తెలుపాలని సూచించారు. ఎక్కడి నుంచి అయినా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం వివరాలతో లాగిన్ అయితే వారికి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. షాపుల యజమానులు యాప్ పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒకరిని నియమించాలని, వారు రైతులకు యాప్ లో బుకింగ్ పై సహాయం చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల వివరాలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఏవో, ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.






## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సభాపతి నిర్ణయం అప్రజాస్వామికం

**న్యాయపోరాటం బాటలో బీఆర్ఎస్**

వాస్తవం : తుంగతుర్తి

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో,వారిపై తక్షణమే అనర్హత వేటు వేయాల్సి ఉండగా సభాపతి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అనర్హత పిటిషన్లను రద్దు చేయడం ఎంత మాత్రం సరైన చర్య కాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంలో సభాపతి వెంటనే నిర్ణయం తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ ముఖ్యమంత్రి సూచనల మేరకే పిటిషన్లను రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన మండిపడ్డారు. ఇది రాజ్యాంగ విలువలను పూర్తిగా తుంగలో తొక్కినట్లేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సభాపతి తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయంతో ఈ అంశం ముగిసిపోదని,అనైతికంగా పార్టీ మారిన ఆ పది మంది శాసనసభ్యుల పదవులు రద్దయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని ఆపదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై రాష్ట్ర బీఆర్ఎస్ నాయకత్వం చట్టపరంగా ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో ఉన్నత న్యాయస్థానం



మరియు అత్యున్నత న్యాయస్థానాల ద్వారా న్యాయపోరాటం కొనసాగిస్తూ ఫిరాయింపుదారులకు గుణపాఠం చెబుతామని తాటికొండ సీతయ్య హెచ్చరించారు.

## ఒక్కరు తప్ప అందరూ ఆయనకే ఓటేశారు

వాస్తవం : అడ్డగూడూరు



మూడవ విడత ఎన్నికల్లో భాగంగా బుధవారం జరిగిన ఎలక్షన్‌లో మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఒకటవ వార్డు అభ్యర్థి కప్పల గోపికి 119 ఓట్లకు గాను ఆయనకు 118 ఓట్లు పోలయ్యాయి. ఒక్కరు తప్ప అందరూ ఆయనకే ఓటేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా చరిత్రలో ఏ అభ్యర్థి సాధించని విజయం సాధించారని గోపిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితేచేతుల మీదుగా గురువారం నాసా కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ....నాసా కు సంబంధించిన కార్యక్రమాలు స్కూల్‌లో జరపడం చాలా మంచి అవకాశంగా పిల్లలకి చూడొచ్చని,అంతరిక్షానికి సంబంధించినటువంటి పరిజ్ఞానం పిల్లలకి స్కూలు నుండే ఇవ్వడం చాలా మంచి కార్యక్రమాన్ని శ్రీ చైతన్య యాజమాన్యం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, నాసా ఇంచార్జ్ నాగరాజు, డీన్ అంజయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుధీర్, విద్యార్థిని విద్యార్థులను పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఉత్కంఠ వాతావరణం

**కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ నిరసనలు**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం ఉత్కంఠ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ,భారతీయ జనతా పార్టీ ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు వినిపించడంతో భయానక వాతావరణం నెలకొంది. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను కుట్రపూరితంగా వేధింపులకు గురి చేయడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ గారి పేరును తొలగించడం పట్ల బిజెపి కార్యాలయాల ఎదుట ఏసీసీ పిలుపు మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఇఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. బిల్లింగ్ పై నుండి కాంగ్రెస్ కి వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తల నినాదాలు.... పోట పోటీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నినాదాలుచేశారుకాంగ్రెస్ అధినేత లు సోనియా, రాహుల్ గాంధీ పై ఈడి కేసులను కోర్టు తప్పు పట్టిన నేపథ్యంలో బీజేపీ అరాచకాలపై సిరిసిల్ల లో కాంగ్రెస్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల లోని బిజెపి కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. అప్పటికే






బిజెపి కార్యాలయంలోకి ఉన్న బీజేపీ శ్రేణులు...వాళ్ళను బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. బిజెపి కార్యాలయం ముందు వేసిన టెంట్ ను పోలీసులు తొలగించారు. బైపాస్ రోడ్ లోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బైఠాయించిన నిరశన వ్యక్తం చేశారు. భారీగా పోలీసులు మోహరించారు. నిరసన ప్రదర్శన అనంతరం పోలీసులు శాంతింపజేశారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజ్ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110


మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy


# ప్రైవేట్ పాఠశాలల ర్యాంకుల కోసం విద్యార్థులకి శిక్షలు

**విద్యార్థులను వేధింపులపై చర్యలు చేపట్టాలి**

**భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం డిమాండ్**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు వి ద్యార్థులను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకులు పోతు అని ల్ కుమార్ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సం దర్భంగా పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూగత రెండు నెలలుగా వేములవాడలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా ర్థులపై జరుగుతున్న వేధింపులపై తల్లిదండ్రులు, విద్యా ర్థుల నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని అన్నా రు.ఈ అంశంపై వినతిపత్రం గురువారం ఇవ్వడానికి ఎంఈఓ కార్యాలయానికి వెళితే విధి వేళల్లో కూడా ఎం ఈఓ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం చా లా శోచనీయమని విమర్శించారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తు విద్యార్థులను శారీరకంగా శిక్షించడం, ఆదివారం స్పెష ల్ క్లాసుల పేరుతో అధిక విద్యా ఒత్తిడి పెడుతుబా ల్యాన్ని హరిస్తున్నాయని మండిపడ్డారు.ఎంఈఓ వెంటనే స్పందించి వేములవాడ పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశా లలకు నోటీసులు జారీ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకా రం విద్యాసంస్థలు నడిపేలా చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. విద్యార్థి వేధింపులు లేకుండా తల్లిదం డ్రులతో చర్చిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆ ర్ఎస్ వి నాయకులు తుమ్మల దిలీప్, రాకేష్, శివ, తది తరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యంపై కేసు నమోదు

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండలం జోగా పూర్ గ్రామానికి చెందిన ఓ యువతి కనబడుట లేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు చం దుర్తి ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పులి పద్మ-శ్రీనివాస్ దంపతుల కుమార్తె పులి ప్ర త్యూష (23) అనే యువతి బుధవారం అర్ధరాత్రి 12: 30 సమయంలో ఇం ట్లో నుండి వెళ్ళిపోయింది. వీరు ఒంటి గంట సమ యం లో చూసేసరికి యువతీ ఇం ట్లో లేకపోవడం తో చుట్టూ పక్కల వెతికిన దొరకలే దు. అదే గ్రామా నికి చెందిన మామిడి ప్రవీణ్ అనే వ్యక్తి తమ కూతురి ని తీసుకెళ్లినట్లు అనుమానం ఉంద ని తల్లి పద్మ ఇ చ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు నట్లు తెలిపారు.

### రాజకీయాలలో న్యాయవాదులు ప్రజలకు

# అంకితభావంతో సేవలందించాలి

**పదవులకు వన్నె తెచ్చే విధంగా వ్యవహరించాలి**

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు**

**గుడిసె సదానందం**

**వాస్తవం : వేములవాడ**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన న్యాయవాదులు ఆయా గ్రామ ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తు మంచి పేరు సంపాదిం చుకోవాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం కోరారు. వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ లో న్యాయవాదు లుగా ప్రాక్టీస్ చేస్తు దుంద్రపల్లి గ్రామ సర్పంచ్గా ఎన్నికైన జంగం అంజ య్య,వివిధ గ్రామాల వార్డు సభ్యులుగా గెలుపొందిన మారుమొకం అనిల్ కుమార్,కన్నం అనిల్,తోట శేఖర్ లను గురువారంన్యాయవాదులు శాలువాలతో సన్మానిం చి మెమెంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లా డుతూ..ఎన్నికల్లో గెలుపొందిన న్యాయవాదులు ప్రజల కు సేవలందిస్తు రాజకీయ విలువలను పెంచాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, గోరికార్ శ్రీనివాస్, పర్లపల్లి అంజయ్య, పెంటరాజు, జక్కుల పద్మ, తదితరులున్నారు.

## వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక సాయం



**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం నియోజకవర్గంలోని లక్ష్మీపురం గ్రామాని కి చెందిన పొన్నం రాజయ్య అల్లుడు పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తి కి,ఇటీవల అదే గ్రామానికి చెం దిన అంబటి శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసు కున్నడు విషయం తెలుసుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ రా ష్ట్ర నాయకులు,వ్యాల్ల హరీష్ రెడ్డి గ్రామానికి వచ్చి బా ధిత కుటుంబాలను కలిసిపరామర్శించారు. అదేవిధం గా ఒక్కో కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి వారే ప్రత్యక్షంగా వచ్చి వా రి చేతుల మీదుగా ఆర్థిక సాయం బాధిత కుటుం బాలకు అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డికి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 14 వ డివిజన్ (ఓల్డ్ ) ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి,బోట్ల పోషం,బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ అధికాం ప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ,సిగిరి రాము,కొండ సురేష్,పోయిల రవి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ

# అభివృద్ధి పనులు పరిశీలన

**అధికారులతో సమీక్ష**

**వాస్తవం : వేములవాడ**





వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీని వాస్ గురువారం పనులను పరిశీలించారు.వేములవాడ రాజన్న ఆలయఅతిథి గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆలయ ప్రధాన ఆలయ రాజగోపురం నిర్మాణం, ఆలయ విస్తరణ పనులు, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం నిర్మాణం, రాజగోపుర అభివృద్ధి పనుల పురో గతిపై సంబంధిత అధికారులతో విపులంగా చర్చించా రు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణం గా, నిర్ణీత కాలపరిమితిలో పూర్తిచేయాలని అధికారుల కు ఆది శ్రీనివాస్ సూచనలు జారీ చేశారు.భక్తుల సౌక ర్యార్థం చేపడుతున్న నిత్య అన్నదానం భవనం, ఇతర అనుబంధ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అ లాగే కొత్తగా నిర్మించబడుతున్న భవనాల వద్ద భక్తులకు సరిపడా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలనిఆదేశించారు. నిర్మాణ భద్రత, డిజైన్, సాంకేతిక అంశాలపై నిపుణుల సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నా రు.ఈ సమావేశంలో ఇంజనీర్లు,ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110


మానసాని కృష్ణారెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# సింగరేణి అధికారులను అడ్డుకున్న బుధవారం పేట గ్రామస్తులు

వాస్తవం : రామగిరి

బుధవారంపేట గ్రామపంచాయతీ పరిధిలోని 708 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు గ్రామంలోని ఇండ్లు సైతం తీసుకుంటామని గత 15 సంవత్సరాల క్రితమే నోటిఫికేషన్స్ ఇచ్చి డిఎన్,డిడి చేసి అవార్డు పాస్ చేయడం జరిగింది.ఆ సమయంలో వ్యవసాయ భూములకు సింగరేణి సంస్థ ఇస్తామన్న పరిహారం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో రైతులు కోర్టు ద్వారా అవార్డు క్యాన్సల్ చేసి సింగరేణి స్వాధీనంలో ఉన్న భూములని రైతుల పేర్ల మీదికి ఎక్కించాలని పోరాటం చేశారు.కోర్టు తీర్పు మేరకు రెవెన్యూ అధికారులు టీఎం 33 ద్వారా భూములను రైతుల పేర్ల మీదికి మార్చిడి చేసే విధంగా మోకా సర్వే చేసి కొంతమంది రైతుల భూమిని మాత్రమే ఆన్లైన్లో ఎక్కించడం జరిగింది. మిగతా రైతులు ఎమ్మార్వో ఆఫీస్,ఆర్డీఓ ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయినా వారికి మాత్రం న్యాయం జరగలేదు.ఇప్పటికి సైతం ఆ సమస్యనే అలాగనే ఉంచి బుధవారంపేట పరిధిలో గల 88 ఎకరాల భూమిని అవార్డు చేసి తీసుకున్నారు.ఇంకా 444 ఎకరాల వ్యవసాయ భూమిని మాత్రమే తీసుకుంటామని హద్దులు వేసినారు.ఇప్పుడు బుధవారంపేట గ్రామపంచాయితీ పరిధిలో భాగమైన కొన్ని ఇండ్లకు నెంబర్లు వేస్తామని గ్రామపంచాయతీకి ఎలాంటి నోటీసు ఇవ్వకుండా,గ్రామపంజచాయతీ వద్ద ఎలాంటి గ్రామసభ గాని,మీటింగ్ గాని నిర్వహించకుండా రాత్రికి రాత్రే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా మైకుతో రాత్రి 8 గంటలకి రేపు ఉదయం 10 గంటలకు ఇండ్లకు నెంబర్లు వేయడానికి సింగరేణి అధికారులు వస్తున్నారు అందరూ తమ తమ ఇండ్లకు సంబంధించిన ఆధారాలు పట్టుకొని ఉండగలరని అనౌన్స్ చేసినారు.ఈ విషయంలో సర్వే కోసం వచ్చిన రెవెన్యూ డిపార్ట్మెంట్ వాళ్ళని,సింగరేణి సంస్థ వాళ్ళని బుధవారంపేట గ్రామ రైతులు,ప్రజలు అడ్డుకోవడం జరిగింది.అదేవిధంగా మా బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల మొత్తం వ్యవసాయ భూముల



తోపాటు,గ్రామాన్ని సైతం పూర్తి స్థాయిలో తీసుకుని మెరుగైన పరిహారం ఇస్తూ ఆర్ అండ్ ఆర్ ద్వారా సకల వసతులతో కొత్త గ్రామాన్ని ఏర్పాటు చేసి మాకు తగిన న్యాయం చేయకుంటే సింగరేణి సంస్థ నిర్వహించే పనులను గ్రామస్తులు,రైతులు అందరూ కలిసి అడ్డుకొని ఎంతటి నిరసనకైనా, త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు

## మహిళా సంఘాలకు రుణ మంజూరు పత్రాలు అందజేత

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా హుస్నాబాద్ మున్సిపాలిటీ కి సంబంధించిన పట్టణ మహిళా సంఘాలకు గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో కమీషనర్ మల్లి కార్జున్ సూచనలతో మెప్మాకి చెందిన 13 సంఘాలకు గాను 1 ఒక కోటి 84 లక్షల రూపాయలు వివిధ మహిళా సంఘాలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యూకో బ్యాంక్ హుస్నాబాద్ బ్రాంచ్ సహకారంతో జోనల్ మేనేజర్ శ్రీకాంత్ పట్టణానికి విచ్చేసి వివిధ మహిళా సంఘాలకు మెప్మా పిడి హన్మంత రెడ్డితో కలసి ఋణ మంజూరు పత్రాలు వివిధ సంఘాల సభ్యులకు అందజేశారు.దీనికి సంఘాల సభ్యుల మహిళలు అందరూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మెప్మా పిడి మాట్లాడుతూ పట్టణ మహిళలు



ఋణాలు తీసుకొని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని వ్యాపార వేత్తలుగా ఎదగాలని మహిళలకు పిలుపునిచ్చారు. జోనల్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మా యూకో బ్యాంక్ ద్వారా మహిళా సంఘాలతో పాటు వివిధ, వ్యాపార గృహ రుణాలు కూడా మహిళలకు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మెప్మా టౌన్ కో ఆర్డినేటర్ సంతోషి మాత,యూకో బ్యాంక్ మేనేజర్ రవి. చీఫ్ మేనేజర్ మనోజ్ కుమార్,మెప్మా ఆర్ పి లు వివిధ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో

## ఉచిత మగ్గం వర్క్ శిక్షణ శిబిరం

గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య



వాస్తవం : రామగిరి

గురువారం రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ సింగరేణి సంస్థ అర్జీ త్రి జి.ఎం సుధాకర్ రావు సహకారంతో రాజాపూర్ గ్రామ మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు సర్పంచ్,ఉపసర్పంచ్,రాజాపూర్ పాలక వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా తానుముందుకు సాగుతానని ఇది ప్రారంభం మాత్రమేనని రానున్న రోజుల్లో మరిన్ని మంచి పనులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకుకపోయేలా కార్యక్రమాలు నిర్వహిస్తానని వారు సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్,వార్డ్ సభ్యులు కాల్వ రజిత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటేటి రవి,మాటేటి శ్రీనివాస్,మాజీ వార్డ్ సభ్యులు నరహరి సంతోష్,కాల్వ మహేష్,రాజాపూర్ గ్రామ మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టి టి ఎస్ అంతర్గాం స్వతంత్ర సర్పంచి అభ్యర్థి

వాస్తవం : అంతర్గం

పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వద్ద పార్టీలో చేరిన– టిటిఎస్ అంతర్గాం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఆంగోతు రవి నాయక్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన అంతర్గాం స్వతంత్ర సర్పంచి అభ్యర్థిగా గెలిచిన ఆంగోత్ రవి నాయక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ విద్యావేత్త, యువ నాయకుడు టి టి ఎస్ అంతర్గం సర్పంచ్ అభ్యర్థి అంగోత్ రవి నాయక్ వారి మిత్రబృందంతో పార్టీలోకి రావడం చాలాఆనందకరమని,రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఏ పార్టీ నుండైనా కావచ్చు, స్వాతంత్ర అభ్యర్థులైన కావచ్చు, మా పార్టీలో చేరుతున్నారని దానికి కారణం గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు, గెలిచినటువంటి సర్పంచి అభ్యర్థులు గ్రామాన్ని అభివృద్ధి చెందించాలంటే వారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేసినప్పుడే గ్రామ అభివృద్ధి సాధించవచ్చు అనే ఉద్దేశంతో ప్రతి సర్పంచ్ అభ్యర్థి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ లోఉండి గెలిచినటువంటి సభ్యులను, పార్టీలోకి వచ్చినటువంటి సభ్యు



లను ఆహ్వానిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యమవుతుందనే ఉద్దేశంతో నేను స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలిచి నా మిత్ర బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాకు సహాయ, సహకారాలు అందించి మాకుతోడుగా ఉండి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా మాకు వెన్న అంటూ ఉంటారని నమ్మకంతో ఆంగోత్పార్టీలో చేరడం జరిగిందని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిఆంగోత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ అభ్యర్థి అంగోత్ రవి నాయక్, వారి మిత్ర బృందం, గ్రామ మహిళలు, పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంగోతు సూరి నాయక్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నూతనంగా గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

రాష్ట్రరవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వాస్తవం : హుస్నాబాద్





హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూనూతనంగా గెలిచిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి పక్షాన, పీసీసీ పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 173 సర్పంచ్‌లు ఉంటే,సైదాపూర్ మండలంలో 2 గ్రామాలకు ఎన్నికలు కాలేవని మొత్తం 171 గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరిగాయని171 సర్పంచ్ లకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ సొంతగా 108 మంది గెలిచారు.11 మంది ఇండిపెండెంట్ లు కాంగ్రెస్ లోకి వస్తున్నారు.నియోజకవర్గంలో మొత్తం 171 గ్రామ పంచాయతీ లకు 119 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు అవుతున్నారు.బిఆర్ఎస్ 40, బీజేపీ 10, సీపీఐ 2 గ్రామ పంచాయతీలు గెలిచాయి.సర్పంచ్‌లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి తో విజయం సాధించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆశీర్వదించారు. నియోజకవర్గంను అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు.

## ట్రినిటీ డిగ్రీ,పీజీ కళాశాలలో

# ఎన్సీసీ యూనిఫాం,ఉపకరణాల పంపిణీ

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



పెద్దపల్లి లోని ట్రినిటీ డిగ్రీ,పీజీ కళాశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ) ఆధ్వర్యంలో నూతనంగా చేరిన క్యాడెట్లకు యూనిఫాం,అవసరమైన ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రమశిక్షణ,దేశభక్తి భావాలను పెంపొందించే దిశగా ప్రత్యేకంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి హాజరై, నూతన ఎన్సీసీ క్యాడెట్లకు యూనిఫాం,ఉపకరణాలను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అలాగే భారత సైన్యంలో లభించే వివిధ ఉద్యోగ అవకాశాలు,ఎన్సీసీ సర్టిఫికెట్ల ద్వారా కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశ సేవే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నీతా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ఎం.రామ్‌చందర్,ఎన్సీసీ ఇన్‌స్ట్రక్టర్ వి.సతీష్,కళాశాల అధ్యాపకులు,ఎన్సీసీ క్యాడెట్లు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపి బలపరిచిన సర్పంచ్‌లుగా గెలుపొందిన అభ్యర్థులకు సన్మానం

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



బిజెపి బలపరిచిన అభ్యర్థులు పెద్దపల్లి మండలంలోని నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ గా వెల్పుల రమేష్,బొంపల్లి గ్రామ సర్పంచ్‌గా దాడి మౌనిక సంతోష్ విజయం సాధించిన సందర్భంగా,బిజెపి నాయకులు వారికి సన్మానం చేయడం జరిగింది.బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా గాని అధర్మం వైపు వెళ్లకుండా ధర్మం వైపు నిలబడి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు ఆయా గ్రామాల ప్రజలకు,శ్రేయోభిలాషుల కు, మిత్రులకు,గెలుపుకోసం కష్ట పడ్డ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే ఎంపీటీసీ,జెడ్పిటిసి,మున్సిపల్,ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన గాని అధిక సంఖ్యలో సీట్లు కైవసం చేసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సోమారపు లావణ్య,పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, రామన్న, మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి,ఎర్రోళ్ల శ్రీకాంత్,గుడ్ల సతీష్,బోలావేన సురేందర్, ముంజ రాజేంద్రప్రసాద్,గాదని సతీష్, సిలారపు మహేష్, ఆనందరావు,నవీన్,సతీష్, కుక్క అంజి,అనాసి వంశీ, అనుదీప్,తదితరులు, పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడలో

# కాంగ్రెస్ విజయోత్సరాలి



డోర్నకల్ : వాస్తవం

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బానోత్ శామ్,భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి డీజే పాటలతో డ్యాన్సులు చేస్తూ గ్రామంలోని పలు వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తాళ్లూరి హనుమ మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థి శ్యామ్ ను భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ది నరసింహ, గ్రామ పార్టీ అధ్యక్షులు రామారావు, వక్కంతుల రావి, మేదరమెట్ల సత్యం,కట్ల నారాయణ,తాళ్లూరి వెంకన్న, మాధ శ్రీను,మల్లం అనిల్, బోడ హరి,మందపల్లి రామారావు, రామ కృష్ణ,గాయకుడు రామారావు, కుటంబ రావు,వార్డ్ మెంబర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రోడ్లపై పశువులు విడిచి పెట్టె యజమానులకు

## మున్సిపల్ కమిషనర్ కీలక ప్రకటన

పశువుల యజమానులు ఇకపై అప్రమత్తంగా ఉండాలి

వాస్తవం : మంథని




రోడ్లపై పశువులను విడిచి పెట్టే యజమానులు ఒక ఆవుకు రూ.300 కాపలదారునికి నెలకు చెల్లిస్తే గోశాల వారి సంరక్షణలో ఉంచబడతాయని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. లేని యెడల మీకు పూర్తిగా ఆవుల సంరక్షణ అవసరం లేదు అనుకుంటే గోశాలలో ఉచితంగా సంరక్షించబడతాయని తెలిపారు. ఒక వేళ ఆవు చనిపోతే తిరిగి ఆవు స్థానములో మీకు వేరొక ఆవు గోశాల నుండి మీకు ఇవ్వబడుతుందని అన్నారు.ఇది కపిళ గోశాల నుండి మంథని మున్సిపల్ వారు తీసుకున్న అంగీకారం అని తెలిపారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై వదిలే పశువుల యజమానులు ఈ ప్రకటనను గమనంలోకి తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో మున్సిపల్ వారు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి తదుపరి చర్య తీసుకో పడుతుందని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మామిడిపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్

కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి నూతంగా ఎన్నికైన సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి,ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర వార్డు సభ్యులు బెదిరే మహిపాల్,కులేరి రవి, నంద్యాడపు రజిత,లోకుర్తి శంకర్ లు గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.ఈ సందర్భంగా వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారిని ఘనంగా సత్కరించారు.గ్రామాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు.నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



# మంత్రాలతో పైసలు రాలుస్తున్నారు ..

**పూజల పేరిట పైసల దోపిడీతో బేంబెలెత్తుతున్న భక్తులు**

**నమ్మితిరా సిద్దా అంటే డబ్బులకు గాలం వేస్తర బిడ్డా**

**అన్నట్లుంది పూజారుల యవ్వారం**

**వాస్తవం : మందమర్రి (మోకనపల్లి బద్రి)**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో వెలిసిన దేవాలయాల్లో గత కొంతకాలంగా పూజల పేరిట భక్తుల జేబులకు చిల్లులు చేస్తున్నట్లు పట్టణంలోని భక్తులు, ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.భక్తులు వారి కుటుంబంలో ఉన్న ఇబ్బందులను పూజారులకు చెప్పుకున్నట్లయితే..కొంతమంది పూజారులు భక్తులకు చిత్ర కథలు చెబుతూ..కంగారు పెడుతూ..గ్రహదోషం ,కుజ దోషం,శనిదోషం అంటూ ఆకాశంలో కనిపించకుండ ఉన్న గ్రహాల పేర్లన్నీ చెప్పి గందరగోళం సృష్టిస్తూ.. దోషాలు ఉండడంవల్ల ఇంట్లో అందరి ఆరోగ్యాలు పాడవుతున్నాయని ,ఆర్థికంగా, శారీరకంగా..మానసికంగా , కుటుంబంలో కలహాలు, పలు రకాల చెప్పుకోకూడని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,దానికి పలు పూజలు చేయాలని మనిషిని బట్టి, అతని ఆర్థిక స్థితిగతిని బట్టి , ఒక్కొక్కరి వద్ద 30000 నుండి మొదలుకొని లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారంటూ ఆవేదన చెందుతున్నారు పట్టణ ప్రజలు, కొంతమంది ఈ విషయాలను బయటకు చెప్పుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇది ఇలానే.. కొంతకాలం కొనసాగితే.. భక్తులు గుళ్లకు దూరం కావడం ఖాయం అంటున్నారు ప్రజలు ,పాపాలకు ప్రాయశ్చిత్తం చేయవలసిన పవిత్ర పూజారులు,పైసలకు గాలం వేయటం సబబు కాదు అంటున్నారు మేధావులు ,దాదాపుగా గుడికి వచ్చే వాళ్లంతా.. సామాన్య ,మధ్యతరగతి ప్రజలే, పేదవాడు అర్చనల, పూజల ఖర్చులు భరించలేక పరాయి మతానికి ఎప్పుడో పయనమయ్యాడు. ధనవంతుడు గుడి వైపు చూడనే చూడడు, ఇలాంటి పరిస్థితుల్లో.. కేవలం మధ్యతరగతి ప్రజల్ని టార్గెట్ చేస్తూ..పూజల పేరిట ఆర్థికంగా ,మానసికంగా ఇబ్బందులు పెట్టడం సబబు కాదు అంటున్నారు భక్తజనం, కొంతమంది మేధావి వర్గం అయితే మంత్రాలకు చింతకాయలు రాలుతాయో.. లేదో తెలియదు కానీ..పైసలు మాత్రం రాలుస్తున్నారంటున్నారు. ఇంకొంతమంది అయితే..వేద పాఠశాలలో విద్యను అభ్యసించిన వారికి వేదాల,ఉపనిషత్తులలో ఏమి రాసిందో తెలుస్తుంది గానీ..ఇలా కొంత మేరకు పాండిత్యం తెలిస్తే చాలు,అమాయక ప్రజలకి మూఢనమ్మకాలు చెప్పి ,ఆర్థిక దోపిడి చెయ్యెచ్చు అనుకోవడం పొరపాటు అంటున్నారు మేధావులు ,పూజారి అంటే.. ప్రజలు పాపాలలో ఉన్నప్పుడు వారిని కాపాడే పవిత్రమూర్తులు, భగవంతునికి –భక్తునికి అనుసంధానులు, కానీ..నేడు అంతా మారిపోయింది అంటున్నారు.ఏది ఏమైనప్పటికీ, ఇప్పటికైనా ..కొంతమంది పూజారులు భక్తుల ఆవేదన అర్థం చేసుకుంటారని అభిప్రాయపడుతూనే.. మీరు చేస్తున్న పనులను పట్టణవాసులు ఎల్లవేళలా.. గ్రహిస్తున్నారని ఆలోచించుకోవాలంటున్నారు .హిందూ నేలలో సురా ముప్పై కోట్ల మంది దేవతలు తిరిగి ఆడారని చరిత్ర చెబుతున్న సత్యం, అలాంటి పవిత్ర నేలను అపవిత్రం చేయకూడదని పట్టణ మేధావులు, విద్యావేత్తలు ,పలు కుల సంఘాల నాయకులు, భక్తులు అభిప్రాయపడుతున్నారు.



**బి.ఆర్.ఎస్.పార్టీ బలపరిచి గెలిచిన**

# సర్పంచ్‌లకు పార్టీ అండగా ఉంటుంది

**బి.ఆర్.యస్.పార్టీ అధికారంలో ఉన్నప్పుడే**
**గ్రామాల అభివృద్ధి జరిగింది**
**గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం**
**అధిక నిధులు ఇవ్వాలి**
**బి.ఆర్.యస్.పార్టీ**
**నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**

**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో బి.ఆర్. యస్. పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ లకు పార్టీ నాయకత్వం ఎప్పుడు అండగా ఉంటుందని గురువారం పార్టీ నాయకుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్ని జిమ్మిక్కులు చేసిన బి. ఆర్.యస్.పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ లుగా గెలిచి నియోజకవర్గంలో పట్టుసాధించారని కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించక పోతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వం మా పార్టీ అధికారం లో ఉన్నదని గ్రామానికి నిధులు రానివ్వం అని బెదిరించారని చెప్పారు. అయినా పార్టీ పై నమ్మకం తో ప్రజలు అనేక మంది బి.ఆర్. యస్. పార్టీ బలపరిచిన సర్పంచ్ లు గెలిపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసిన బి. ఆర్. యస్.పార్టీ ఎప్పుడు పేద ప్రజల పక్షాన నిలపడి పోరాటం చేస్తుందని తెలిపారు.గతంలో బి.ఆర్.యస్. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ హయాంలో గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి అధిక నిధులు తీసుక వచ్చి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి బి.ఆర్.యస్.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు కేటాయించిందో అంత కంటే ఎక్కువ నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి చూపించాలని కోరారు. బి. ఆర్.యస్.పార్టీ సర్పంచ్ లను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసే విధంగా గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించక పోతే బి.ఆర్. యస్. పార్టీ చూస్తూ ఊరుకోదు అని ఆయన తెలిపారు.



**చిల్కానగర్ డివిజన్‌లో**

## అన్ని పార్కులకు మహర్దశ

**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజు**



**వాస్తవం : ఉప్పల్**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి,హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి డివిజన్‌లోని బ్యాంక్ కాలనీ పార్క్,బాలాజీ ఎన్ క్లేవ్ పార్క్,నార్త్ కళ్యాణ్ పూరి పార్క్,బాలాజీ ఎన్ క్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్,కళ్యాణ్ పూరి పార్కుల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ,ప్రతి పార్కులో సాంక్షన్ అయిన పనులను కాంట్రాక్టర్లతో నిర్ణయిత సమయాన పనులు పూర్తయ్యే విధంగా నిరంతర పర్యవేక్షణలో పనులు త్వరతగతిన పూర్తి అయ్యే విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అన్నీ చర్యలు చేపట్టాలని,పార్కులకు వచ్చే డివిజన్ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని పార్కులలో నూతన టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని వాటికి నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,హార్టికల్చర్ డిపార్ట్మెంట్ మేనేజర్ చారి,సూపర్వైజర్ బాలు సూపర్వైజర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలకృష్ణ గౌడ్,బంటి గౌడ్,కాలనీ సభ్యులు,ఓంకార్ సింగ్ రమణ,శివారెడ్డి,గఫూర్,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## తొడేళ్ల గూడెం ఉప సర్పంచ్‌గా సునీత కృష్ణ

**డోర్నకల్: వాస్తవం**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం తొడేళ్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కళ్యాణి మహేష్,భారీ మెజారిటీతో గెలుపొందారు.ఈ సందర్భంగా గురువారం చేన్న బోయిన సునీత కృష్ణను ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల



శ్రీనివాస్.మాజీ ఎంపీటీసీ సత్యవతి వెంకయ్య.పిట్టల వెంకన్న.లక్క రామకోటి. బుల్లెట్ వెంకట్. సుంకర ప్రవీణ. పగడాల మధు.ఆంగోతు వెంకన్న.తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు.వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఉప్పల్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**

**వాస్తవం : ఉప్పల్**

నాచారం డివిజన్ భవాని నగర్‌లో రూ,40 లక్షలతో నూతన సిసి రోడ్డు నిర్మాణం,నాచారం ఓల్డ్ విలేజ్‌లో రూ,8 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, ఎర్రకుంటలోని ఎల్బీఎస్ కమ్యూనిటీ హాల్ రోడ్డులో రూ,23 లక్షల నూతన సిసి రోడ్డు నిర్మాణానికి మొత్తంగా రూ,71 లక్షల సిసి రోడ్డు పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కేవలం రెండు నెలల కాలంలోనే నాచారంకి సుమారు 9 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. నాచారం రైతు బజార్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో నాచారం డివిజన్ లోని పేద మధ్య తరగతి ప్రజలు చిన్న చిన్న శుభ కార్యాలు చేసుకోవడానికి వీలుండేలా మల్టీపర్పస్ ఫంక్షన్



హాల్ ను తొందరలోనే నిర్మించనున్నామని తెలియజేశారు.మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ,అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,నాచారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,నాచారం ఓల్డ్ విలేజ్ గ్రామ పెద్దలు నాచారం సీనియర్ సిటిజన్స్,ఎర్రకుంట బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నూతన ఉపసర్పంచ్ ఎన్నికైన కోరుకంటి హరికిషన్**

## సన్మానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

జూలపల్లి మండలంలోని బాలరాజుపల్లి నూతనంగా ఎన్నికైన పంచాయతీ ఉపసర్పంచ్ కోరుకంటి హరికిషన్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు వారి నివాసంలో కలిశారు.ఈ సందర్భంగాబాలరాజుపల్లి ఉపసర్పంచ్ కోరుకంటి హరికిషన్ నీ శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయ రమణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడవాల తిరుపతి, కొట్టే సంజీవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరకంటి మల్లయ్య,గసికంటి జనార్ధన్,తోట శంకరయ్య, కొనగానీ మల్లయ్య, పెర్క తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గండిపేటలో గలీజు దందా

**పట్టపగలే మలమూత్ర వ్యర్థాలను**

**తాగునీటిలో కలుపుతున్న వైనం**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రజల దాహార్తి తీర్చే గండిపేటలో కొంతమంది కేటుగాళ్లు కాసులకు కక్కుర్తి పడి మలమూత్ర వ్యర్థాలను కలిపే దందాకు తెరలేపారు. ఇదే విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. అయినా పట్టించుకోని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని వాపోయారు. తాజాగా గురువారం పట్టపగలే మలమూత్ర వ్యర్థాలకు సంబంధించిన సెప్టిక్ ట్యాంకులను గండిపేటలో డంపు చేస్తున్న బాగోతం బయటపడింది. డంపింగ్ విషయాన్ని గమనించిన పరిసర ప్రాంతవాసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.గండిపేట చుట్టుపక్క ప్రాంతాలలోని బడా బాబుల బంగ్లాల నుండి డ్రైనేజీ నీరు గండిపేట లో కలవడాన్ని సాక్షాత్తు ముఖ్యమంత్రి ఖండించిన విషయం విధితమే. తాగునీటిలో డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు చేపట్టామని తెలిపిన విషయము విధితమే. ఇందుకు విరుద్ధంగా కొంతమంది





కేటుగాళ్లు పట్టపగలే బరితెగించి మరి సెప్టిక్ ట్యాంకులను గండిపేటలో డంప్ చేయడం గమనార్హం.పగలే ఇలా ఉంటే రాత్రి సమయాలలో ఏ మేరకు వ్యర్థాల డంపింగ్ జరుగుతుందోనని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల దాహార్తిని తీరుస్తూ పర్యావరణపరంగా ప్రజలను ఆదుకుంటున్న గండిపేట ను కలుషితం కాకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**సముద్రాల గ్రామ ఉప సర్పంచ్‌గా**

## చింతకింది సింగర్

**వాస్తవం : హుస్నాబాద్**




హుస్నాబాద్ నియోజకవర్గంలోనికోహెడ మండలం, సముద్రాల గ్రామంలో నిర్వహించిన గ్రామపం చాయతీ ఎన్నికల్లో 12వ వార్డు నుండి పోటీ చేసిన చింతకింది సింగర్ అభ్యర్థి ఘన విజయం సాధించారు.ఆయన గతంలో మూడుసార్లు వార్డు మెంబర్‌గా, కోహెడ సింగిల్ విండో డైరెక్టర్‌గా, 2018లో హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా పోటీ చేసి ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ ప్రజలతో అనుబంధాన్ని విడిచిపెట్టకుండా సేవా కార్యక్రమాలు కొనసాగించారు. మూడు సంవత్సరాలు వీరభద్రస్వామి ఆలయ కమిటీ మెంబర్‌గా, ఆరు సంవత్సరాలు విద్యా కమిటీ చైర్మన్‌గా సేవలందించారు.తాజా ఎన్నికల్లో ఆయనకు 91 ఓట్లు లభించగా,సమీప ప్రత్యర్థికి 53 ఓట్లు, మూడో అభ్యర్థికి 43 ఓట్లు వచ్చాయి. 38 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఆయన,గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా వి లేకరుల సమావేశంలో తెలియజేశారు.

# దేశానికే తలమానికం సింగరేణి సంస్థ

**ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పనిచేస్తూ దేశానికి వెలుగులు నింపుతున్న సింగరేణి కార్మికులు**

**సింగరేణిని పట్టించుకోని తెలంగాణ బిజెపి ఎంపిలు**

**పెద్దపల్లి ఎంపి వంశీని కోరిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

తెలంగాణ లో ఉన్న ఏకైక పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఐన సింగరేణిని తెలంగాణ బిజెపికి చెందిన పార్లమెంటు సభ్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం తెలంగాణ ప్రజలను, నిరుద్యోగులను, సింగరేణి కార్మికులను అవమానపరచడమేనని, వెంటనే తెలంగాణకు చెందిన బిజెపి ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సింగరేణి యాజమాన్యం కోట్ల రూపాయలు ఖర్చు చేసి గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులు ఎంఎండిఆర్ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలు దక్కించుకోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు మరియు దీని పై ఆధారపడి జీవిస్తున్న వేల మంది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రావని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థికంగా సామాజికంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన తెలిపారు.కనుక తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఎంఎండిఆర్( మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్) చట్టం సెక్షన్ 17 కింద సింగరేణి కి బొగ్గు గనుల ను కేటాయించి తెలంగాణ ప్రాంత నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై పెద్దపల్లి ఎంపి వంశీ క్రిష్ణ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర



ప్రభుత్వంపై ఒత్తిడి చేసి తెలంగాణాలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకో వాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి సింగరేణికి బొగ్గు గనులు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిచో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని బిజెపి ఎంపిల ఇండ్లను ముట్టడి కార్యక్రమంకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# డా.దుర్గం నగేష్‌కు సమతా ఫౌండేషన్ సభ్యుల ఘన సన్మానం



వాస్తవం : గోదావరిఖని ఆర్సీ

అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీసెస్' డాక్టరేట్‌ను పొందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు,సమతా ఫౌండేషన్ చైర్మన్ డా.దుర్గం నగేష్‌ను సమతా ఫౌండేషన్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దుర్గం విశ్వనాథ్, చందనగిరి ప్రమీల మాట్లాడుతూసమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి డా. నగేష్ నిరంతరం చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. మానసిక వికలాంగులకు మెరుగైన వైద్యం,పేదలకు విద్య, వైద్యం, హక్కుల సాధన రంగాల్లో ఆయన చేస్తున్న కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సమత ఫౌండేషన్ సభ్యులకు గర్వకారణమని పేర్కొన్నారు.సన్మానం స్వీకరించిన డా. దుర్గం నగేష్ మాట్లాడుతూఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం వెంకట నరసయ్య, రాపెల్లి క్రాంతి కుమార్, జిమ్మిడి అశోక్,చీమల ఆనంద్,దూట రాజు,జిమ్మిడి శాంతికుమార్,గన్న మహేష్ బెక్కం నిఖిల్,హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# నూతన ప్రజా ప్రతినిధులకు ఘనంగా సన్మానం



వాస్తవం : రామగిరి

ఇటీవల నిర్వహించిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన రామగిరి మండలంలోని నూతన సర్పంచ్‌లకు,ఉప సర్పంచ్‌లకు,వార్డు సభ్యులకు రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ టౌన్‌లోని ఐఎన్టియుసి శ్రీ పాద భవనంలో గురువారం రామగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న,సెంటెనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో,ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.నూతన ప్రజా ప్రతినిధులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.మండలంలో 10 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ రామగిరి మండలంలోని మొత్తం 16 గ్రామ పంచాయతీలకు గాను 15 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా, ఒక గ్రామ పంచాయతీ కోర్టు స్టే కారణంగా వాయిదా పడిందని తెలిపారు.ఎన్నికలు జరిగిన 15 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 10 గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడం జరిగిందని,ఇందుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు,నాయకులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.మిగిలిన ఐదు గ్రామ పంచాయతీలలో నాలుగు గ్రామ పంచాయతీలు ఇతర పార్టీలకు,ఒక గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థికి దక్కినట్లు పేర్కొన్నారు.ఈ ఫలితాలపై సమగ్ర సమీక్ష అవసరమని,ఆయా గ్రామాలలో ఉన్న లోటుపాట్లను గుర్తించి రాబోయే ఎంపిటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలకు ముందే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

## చిలప్ చెడ్ యువ సర్పంచ్ అనిల్ కుమార్‌ను

# సన్మానించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



వాస్తవం : అందోల్

మెదక్ జిల్లా చిలప్ చెడ్ గ్రామ బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్‌గా అనిల్ కుమార్ ముదిరాజ్ 531 మెజార్టీతో అఖండ విజయంసాధించారు. మండలంలోని మెజార్టీలో మొదటి స్థానంలో నిలిచాడు. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ.. వారి సమస్యను తన సమస్యగా భావించి గ్రామ ప్రజలకు చేరువయ్యారు. యువ సర్పంచుగా రికార్డు సృష్టించారు. మూడో విడతలో భాగంగా జరిగిన ఎన్నికల్లో గ్రామంలో మొత్తం 10 వార్డు స్థానాలను బిఆర్ఎస్ బలపరిచిన అనిల్ కుమార్ ప్యానెల్ కైవసం చేసుకున్నాయి. గ్రామంలో ఉదయం నుంచి అనిల్ విజయం పక్క అంటూ యువకులు కేరింతలు కొట్టారు. మధ్యాహ్నం కౌంటింగ్ ప్రారంభం కాగానే సమీప కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నీ దాటుకొని 531 భారీ మెజార్టీతో గెలుపొందారు. రాత్రికి గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగృహంలో సర్పంచి అనిల్ కుమార్, గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి,వార్డు సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి శభాష్ అంటూ కొనియాడారుపాలకవర్గ సభ్యులు కూడా ఆమెను సన్మానించారు.

## గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలను

# ఘనంగా జరిపిన పాస్టర్ రెవ కే.రవికుమార్



వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ,కె రవికుమార్ అధ్యక్షతన ఖైరతాబాద్ నియోజకవర్గం దుర్గాభవాని నగర్ లో ఉన్న బాపిస్టు చర్చిలో గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో పాస్టర్ స్వామి దాస్,పాస్టర్ ఇస్సాక్ జాన్సన్,పాస్టర్ మోసెస్,పాస్టర్ రాజపాల్, పాస్టర్ షర్మిల జాదవ్ పాల్గొన్నారు. పాస్టర్స్ ప్రసంగాలు అక్కడికి వచ్చిన క్రైస్తవ సోదరుల ను ఆకట్టుకున్నాయి. ప్రార్థన జరిగిన ప్రాంతమంతా ఏసు క్రీస్తు నామంతో భక్తిమయమైంది.ఈ వేడుకలలో చర్చ్ విశ్వాసులు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ వారు నిర్వహించిన క్రీస్తు పుట్టుక నాటికలు అక్కడ ఉన్న క్రైస్తవ సోదరులను ఆకట్టుకున్నాయి.అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు పాస్టర్ల దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక కేకును కట్ చేసి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన

# బిఎస్పీ కోనరావుపేట మండల అధ్యక్షులు



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలంలో బహుజన్ సమాజ్ పార్టీకి భారీ షాక్ తగిలింది.బిఎస్పీ మండల అధ్యక్షుడు కుమ్మరి దేవదాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేములవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.దేవదాస్‌ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకిఆహ్వానించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని ఆయన పేర్కొన్నారు.కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన

# నూతనంగా ఎన్నికైన సర్పంచులు

**ఆహ్వానించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**వాస్తవం : మంథని**

మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో మంథని మండలానికి చెందిన పలువురు నూతన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.గుంజపడుగు సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ యూత్ నాయకులు నూనె వెంకటేష్,దండేవేన సంపత్,కలవేన నికిల్ గుమ్మునూర్ సర్పంచ్ చెరుకుతోట సురేష్‌లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతన సర్పంచ్ లుగా ఎన్నికైనందుకు వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని మంత్రి సూచించారు.మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న,మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్,పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ తో పాటు నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా జగదీష్ కుమార్ ఆరవ అమృతోత్సవం



**వాస్తవం : అందోల్**

బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ దివ్య మార్గదర్శకత్వంలో పి ఎస్ ఎస్ ఎమ్ వారి ఆధ్వర్యంలోసంగారెడ్డి జిల్లా పులుకల్ మండల్ రాయపాడు గ్రామ శివారులో గల సాంబశివ పిరమిడ్ ధ్యానం మందిరంలో పిరమిడ్ మాస్టర్. జగదీష్ కుమార్ వారి ఆరవ అమృతోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జగదీష్ కుమార్ వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన చేసిన మంచి పనులు ధ్యాన ప్రచారం ఆత్మీయత అనుభవం తోటి వారితో సన్నిహిత సంబంధం కలిగిన వ్యక్తి అని గొప్ప మాస్టర్ అని అక్కడికి వచ్చినవారు తెలియచేశారు . అనంతరం జ్ఞానదాత బోధన్ సాయిలు మాస్టర్ వారి సారథ్యంలో ధ్యాన జ్ఞాన బోధన నిర్వహించడం జరిగింది సమూహిక ధ్యానం చేయించడం జరిగింది.ఆధునిక యుగములో ధ్యానం ప్రతి ఒక్కరికి అవసరమని అన్ని ఉన్న మానసిక ప్రశాంతత కరువైందని దానిని పొందే ఏకైక మార్గం ధ్యానమని ఎప్పుడు ఎక్కడైనా కూడా చేసుకోవచ్చు అని తెలియజేశారు ధ్యానం వల్ల సంపూర్ణమైన ఆరోగ్యం, శాంతియుతంగా ఉంటారని దైనందిక జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జ్ఞానదాత తెలియచేశారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ పెద్ద రెడ్డిపేట్. ప్రకాష్ రావు. బాల్ రెడ్డి. కమలమ్మ. సంతోషి మేడం. డాకూర్ మల్లన్న. నాగరాజు. ప్రత్యేక ఆకర్షణగా వట్పల్లి మండల కేంద్రంలో గల శాంతినికేతన్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు పాఠశాల సిబ్బంది మాస్టర్ జగదీష్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది . వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిరమిడ్ జనులు పాల్గొన్నారు.

### ఆగ మోత్కూర్ సర్పంచ్ అండెం రేణుక యాదయ్యలను

# సన్మానించిన ఎమ్మెల్యే బత్తుల



**వాస్తవం : మాడుగులపల్లి**

మాడుగులపల్లి మండలంలోని ఆగా మోత్కూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన అండెం రేణుక యాదయ్యలను వార్డు సభ్యులను గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలు మీపై ఎంతో నమ్మకముతో అధిక మెజార్టీ ఇచ్చి మిమ్మలను ఎన్నుకున్నందుకు గాను మీరు గ్రామ అభివృద్ధి పై దృష్టి సారించి వారి నమ్మకాన్ని మరింత పెరిగే విధంగా అభివృద్ధి కార్యచరణలపై దృష్టి సాధించాలని అన్నారు.గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఈ అవకాశాన్ని ఎంతో అదృష్టంగా భావించి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఎలాంటి వివక్ష చూపకుండా పనిచేయాలని నూతన సర్పంచులకు తెలియజేశారు. సర్పంచ్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### ఏలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న


## రెండు టిప్పర్లు,ఓనర్,డ్రైవర్ల పై కేసు నమోదు



**వాస్తవం : మాడుగులపల్లి**

నల్లగొండ జిల్లా మాడుగుల పల్లి మండల పరిధిలోని ఇందుగుల గ్రామం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్ర మట్టిని తరలిస్తున్న టిప్పర్లపై మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య కేసు నమోదు చేశారు ఆర్ ఐ బానావత్ సత్యనారాయణ మరియు జిపిఓ శ్రీనివాస్ ఇద్దరు కలిసి వెళుతున్న సమయంలో వారికి ఎదురుగా ఏపీ 22 వి 4854 మరియు ఏపీ 29 యు 2623 నెంబర్ రెండు టిప్పర్లు ఇందుగుల నుండి మాడుగులపల్లి వైపు వెళుతుండడంతో మట్టి తరలిస్తున్నారని అనుమానంతో ఆ టిప్పర్లను పట్టుకుని తనిఖీ చేయగా వాటిలో మట్టి ఉందని అక్రమంగా మట్టి తరలిస్తున్నారని నిర్ధారించుకొని ఆ టిప్పర్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి రెండు టిప్పర్ల డ్రైవర్లు పోనీ శ్రీను మరియు కొమ్మురాజుల శ్రీను లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడ్గులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.

# వీబీ-జీ రామ్ జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరుతో రెండు దశాబ్దాల క్రితం రూపొందిన గ్రామీణ ఉపాధి కల్పనా పథకాన్ని రద్దు చేసి మోదీ ప్రభుత్వం కొత్త చట్టం తెస్తున్నది. నరేగా స్థానంలో 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-(గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుని మంగళ వారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ బిల్లు నేడు లోక్‌సభలో ఆమోదం పొందింది.ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లుకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. కొందరు వీబీ-జీ రామ్ జీ బిల్లు ప్రతులను చించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో సభ రేపటికి వాయిదా పడింది.

# స్వతంత్ర అభ్యర్థులు ఎటువైపు?

**రెబల్‌గా నిలబడ్డ వారికి పార్టీలో అవకాశం?**
**స్వతంత్రుల చూపు ఎటు ?**
**ఎవరి ఖాతాలో వారే వేసు కుంటున్న వైనం**
**గ్రామాల అభివృద్ధి ముఖ్యమా... పార్టీలు ముఖ్యమా**
**ఎటూ తేల్చుకోలేక పోతున్న రెబల్ స్వతంత్రులు**

వాస్తవం : కోదాడ

కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా తొలి,రెండవ,మూడ వ విడతల్లో గెలిచిన స్వతంత్ర,రెబల్ అభ్యర్థులకు కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల అదినాయకులు వలవేస్తున్నారు. కొన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యక్షంగా మద్దతు తెలిపి గెలుపుకు కృషి చేశారు. మరికొన్ని గ్రామాలలో తాను ఏ పార్టీ నాయకున్ని కాదు స్వతంత్ర అభ్యర్థిని అంటూ ప్రకటించుకొని అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకొని గెలుపొందారు. గెలిచే వరకు బాగానే ఉన్న ఫలితాలు వెలువడ్డాక పార్టీల నుంచి వస్తున్న ఒత్తిడులను తట్టుకోలేక అన్ని పార్టీల అధినాయకులను కలుస్తూ అభినందనలు పొందుతున్నారు. అదే అవకాశాన్ని అదునుగా చేసుకొని ఆ పార్టీ కండువాలు కప్పుకొని సుమా అనిపిస్తున్నారు. దాంతో ప్రజాప్రతినిధులకు తలనొప్పిగా మారిందని చర్చిసుకుంటున్నారు. కోదాడ నియోజకవర్గంలో ఓ గ్రామ సర్పంచు కాంగ్రెస్ పార్టీ నాయకులు కండువా కప్పి వారి జాబితాలో జత చేసుకున్నారు. రాత్రికి రాత్రి రాజకీయ ప్రతినిధులను కలవగా కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపి సర్పంచ్ పదవి వారి వారి పార్టీ ఖాతాలో వేసుకుంటున్నారు. చాలా గ్రామాలలో సర్పంచ్, వారు సభ్యులుగా గెలుపొందిన స్వతంత్ర, రెబల్స్ అభ్యర్థులకు తమ పార్టీలోకి రావాలంటూ ఆహ్వానాలు పలుకుతున్నారు.తమ పార్టీ అభ్యర్థి అంటూ వారికి డిమాండ్ భారీగా పలుకుతుందని చెప్పవచ్చు. మరి కొన్ని గ్రామాలలో సర్పంచ్ ఏ పార్టీ అభ్యర్థి అయితే వార్డు సభ్యులు పార్టీలో చేరేందుకు రెడీ అవుతున్నారు.

**అభివృద్ధా కోసమా...పార్టీ కోసమా?**

తొలి, రెండవ, మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ముగిసిపోయాయి. అయితే మూడు విడతల్లో గెలుపొందిన స్వతంత్రులతో పాటు ఆయా పార్టీల రెబల్స్ అభ్యర్థులు అభివృద్ధా లేక పార్టీనా అనే సందిగ్ధంలో పడ్డారు. మరోవైపు బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా గెలుపొందిన వారు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరితే గ్రామాభివృద్ధికి నిధులు సమీకరించుకోవచ్చనే ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కొందరు సర్పంచ్లు సొంత పార్టీని వీడి





కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. అలాగే కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా గెలిచిన వారు కండీషన్ల మీద తిరిగి పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇలావుండగా ఏ పార్టీకి సంబంధం లేకుండా గెలిచిన స్వతంత్ర అభ్యర్థులకు మాత్రం డిమాండ్ బాగానే ఉంది తమ పార్టీలో చేరాలంటే తమ పార్టీలో చేరాలని స్థానిక నేతలు ఒత్తడి తీసుకు వస్తున్నారు. గ్రామాల అభివృద్ధికై నిధులు ముఖ్యమనే భావనలో కొందరు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈ నెల జరిగే ప్రమాణ స్వీకారోత్సవాల నాటికి లేదా తర్వాతైనా ఏదో ఒక పార్టీ కండువా కప్పుకునే అవకాశం ఉందనేది వినపిస్తుంది.

## ఎమ్మెల్యే సామేలును కలిసిన నూతన ప్రజాప్రతినిధులు

వాస్తవం : అడ్డగూడూరు

మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వతో పాటు పలు గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గురువారం ధర్మారం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మందుల సామేలును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు, సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, వార్డు సభ్యులు పరైపాటి ముత్తిలింగం, పొన్నాల లక్ష్మి, కేసారపు సునీత, చిగుళ్ల గంగరాజు, ఆకుల రేణుక, సీనియర్ నాయకులు రవీందర్ రావు, మాజీ ఉపసర్పంచ్ గంగరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అంజమ్మ, బొమ్మగాని లక్ష్మయ్య, పనుమటి అంజయ్య, దామెర్ల వీరయ్య, దామెర్ల పిచ్చయ్య, కేసారపు ఆంజనేయులు, మాధ వెంకన్న, బండి బిక్షం, పోలేపోయిన మల్లయ్య, బండి నాగరాజు, ఆకుల శ్రీరాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, వీరేష్, బండి నర్సయ్య, శంకర్, పాండు, కన్నెబోయిన శంకర్, ప్రశాంత్, రత్నాకర్, సుధీర్, సురేష్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తర ప్రదేశ్ యువకుడు ఆత్మహత్య



వాస్తవం : రుద్రంగి

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సన్నీ సహని అనేయువకుడు రుద్రంగి మండలానికి పేయింటర్ వర్కర్ గా కూలీ పని చేయడానికి వచ్చి చిన్న చిన్న పేయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతను కిరాయి ఉంటున్న ఇంటి ఆరుబయట రేకులకు గురువారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడుఅటుగా వెళ్తున్న వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతికి వివరాలు సేకరించి మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించికేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆశా వర్కర్‌ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**బకాయిలు చెల్లిస్తేనే కొత్త సర్వేలు..**
**అధికారులకు ఆశా వర్కర్ల అల్టిమేటం**
**ఆరోగ్యశాఖాధికారి, కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రాలు సమర్పణ**

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆశా వర్కర్ లకు రావాల్సిన వివిధ సర్వేల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కలెక్టరేట్ ఏఓ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, యూనియన్ అధ్యక్షురాలు బదవేణి మంజుల లు మాట్లాడుతూ....గత కొంతకాలంగా ఆశా వర్కర్ లు చేసిన లెప్రసీ,పల్స్ పోలియో,ఎలక్షన్ డ్యూటీలతో పాటు ఇతర సర్వేలకు సంబంధించిన డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బకాయిలను చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేస్తామని వారు స్పష్టం చేశారు.అదేవిధంగా సబ్ సెంటర్ డ్యూటీలు, ఏఎన్‌సీ టార్గెట్లు, ఎన్సీడీ సర్వేల పేరుతో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. విధి నిర్వహణలో అధికారుల వేధింపులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పెండింగ్ వేతనాల విషయంలో జాప్యం జరిగితే ఆందోళనలు



ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జయశీల,నాయకురాలు గాయత్రి,జమున,లత,లావణ్య, పాల్గొన్నారు.

# పర్యేక్షనే కాదు... సిన్సియారిటీ కూడా అవసరం

❍పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్ గవర్నెన్స్'

❍ప్రజాసేవలో బాహ్య ఒత్తిళ్ల కంటే అంతర్గత బలహీనతలే ప్రమాదకరం

❍యువ సివిల్ సర్వెంట్లకు మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశం

**వాస్తవం:హైదరాబాద్ బ్యూరో :** 'ఈ దేశం మీ నుంచి కేవలం పర్ఫెక్షన్ మాత్రమే ఆశించడం లేదు... అంతకంటే ఎక్కువగా మీరు చేసే పనిలో సిన్సియారిటీని కూడా కోరుకుంటోంది' అని యువ సివిల్ సర్వెంట్లకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిశా నిర్దేశం చేశారు. గురువారం జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణలో నిర్వహించిన 'స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఫర్ ఏఐఎస్ అండ్ సీసీఎస్ ఆఫీసర్స్- 2025' ముగింపు వేడుకలకు ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గవర్నెన్స్ అంటే కేవలం ఫైళ్లు, నిబంధనలు కాదని, అది ప్రజలతో మమేకమయ్యే ఒక హ్యూమన్ రిలేషన్ అని అన్నారు. అధికారం, హోదా, ప్రోటోకాల్స్ అన్నీ తాత్కాలికమని.. ప్రజల జీవితాల్లో మీరు తీసుకొచ్చే సానుకూల మార్పు మాత్రమే శాశ్వతమన్నారు. నిర్ణయాలు తీసుకునే సమయంలో సమాజంలోని చిట్టచివరి వ్యక్తిని, నిరుపేదల ప్రయోజనాలనూ పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. అప్పుడే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయన్నారు. కార్యాలయాలకు మాత్రమే పరి





మితం కాకుండా నిత్యం ప్రజలతో మమేకం కావాలని ఉద్బోధించారు. ప్రజా సేవలో బాహ్య ఒత్తిళ్ల కంటే అహంకారం, ఉదాసీనత, అవినీతి లాంటి అంతర్గత బలహీనతలే ప్రమాదకరమని హెచ్చరించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ స్వీయ నియంత్రణ పాటిస్తూనే... నిజాయితీ, వినమ్రత, ధైర్యం కోల్పోవద్దని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పౌర సేవలు ప్రజల ముంగిటకు చేరాలంటే టెక్నాలజీ వినియోగం అత్యవసరమన్నారు. అయితే... ఆ సాంకేతికత ప్రజలకు చేరువగా ఉండాలి కానీ, వారిని భయపెట్టేలా ఉండొద్దన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్ గవర్నెన్స్' సాధ్యమవుతుందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని యువ అధికారులకు సూచించారు.

## మండలంలో నూతన ఉప సర్పంచ్‌ల ఎన్నిక



**వాస్తవం ,మందమర్రి డిసెంబర్ 18 :** మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో నిర్వహించిన సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా బుధవారం అర్ధరాత్రి వరకు ఉప సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించారు. తాజాగా మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో ఎన్నికైన ఉప సర్పంచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. కొత్రంగి రాజన్న (ఆదిల్ పేట),దుర్గం శ్రీనివాస్ (అందుగులపేట), పోరెడ్డి మొండి (బొక్కలగుట్ట), గిర్నాటి జనార్ధన్ (చిర్రకుంట), దుర్గం పోశం (మామిడిగట్టు), పెంచాల అమృత (పొన్నారం),బానోత్ గట్టు (పులిమడుగు), ఎంబడి సతీష్ (సారంగపల్లి),చింతల మణితేజ (శంకర్పల్లి), సుద్దుల రాజేశ్వరి (వెంకటాపూర్)లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ లను ఆయా గ్రామాల వార్డు సభ్యులు గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు.

## మామిడిగట్టులో విజయోత్సవాలు



**వాస్తవం: మందమర్రి డిసెంబర్ 18:** మండలంలోని మామిడిగట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన సుంకరి దివ్య సతీష్‌లు ఘన విజయం సాధించారు. బుధవారం రాత్రి ఓట్ల లెక్కింపు అనంతరం అధికారులు దివ్య గెలుపొందినట్లు ప్రకటించారు.భారీ విజయం సాధించిన దివ్య సతీష్ లను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకుంటూ, టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు వారి మద్దతుదారులు పాల్గొన్నారు.

## వేలం పాటను వ్యతిరేకించండి..

# మణుగూరును రక్షించండి

మణుగూరు పీకే ఓసీపీ-2 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ

బొగ్గు బ్లాక్ ల వేలానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతాం

టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి



**వాస్తవం:గోదావరిఖని :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు బ్లాక్‌ల వేలంలో సింగరేణి సంస్థ మణుగూరు పీకే ఓసీపీ-2 ఎక్స్ టెన్షన్ బ్లాకును ప్రైవేట్ వ్యక్తులకు దార దత్తం చేసే కుట్ర జరుగుతుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 8న జరిగే బొగ్గు బ్లాక్ ల వేలంలో మణుగూరు పీకే ఓసిపి-2 బ్లాకును వేలం ద్వారా అమ్మేందుకు నిర్ణయించారని ఆయన ఆరోపించారు. దీనిని అడ్డుకోవాల్సిన సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీలు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ సింగరేణి కూడా వేలంలో పాల్గొంటుందని చెబుతూ నష్టం చేసే విధంగా చూస్తున్నారన్నారు. జనవరి 8న జరిగే వేలంపాటలో మొత్తం ఏడు సంస్థలు పాల్గొంటున్నాయని, అందులో సింగరేణి పాల్గొని ఆ బ్లాక్ దక్కకపోతే పరిస్థితి ఎలా ఉంటుందనేది ముందుగానే పరిగణలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.పోటీ మార్కెట్లో బ్లాక్ దక్కుతుందా..? లేదా అనేది మన చేతిలో ఉండదని, ఈ కారణంగానే వేలంపాటను నిర్వహించకుండా అడ్డుకోవాలని ఆయన కోరారు. బొగ్గు బ్లాక్ ల వేలంపై గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పోరాటాలకు సిద్ధం కావాలని వారు ప్రభుత్వాలకు అనుకూలంగా వ్యవహరిస్తే కార్మికులు సహించరని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు బ్లాక్‌ల వేలానికి వ్యతిరేకంగా టీబీజీకేఎస్ కలిసివచ్చే కార్మిక సంఘాలతో ఐక్య పోరాటాలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సమావేశంలో ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య ,అధికార ప్రతినిధి పర్లపల్లి రవి , జావేద్ పాషా, కోశాధికారి చెల్పూరి సతీష్.పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్ ,అన్వేష్ రెడ్డి, వాసార్ల జోసెఫ్ , జనగామ మల్లేష్ ,పల్లె సురేందర్ ,రెహమాన్,దేవేందర్,టిప్పుసుల్తాన్ పాల్గొన్నారు.

